క్లుప్తంగా

క్రీస్తు మార్గం అనుసరణీయం



కేకు కట్ చేస్తున్న సమన్వయకర్త విజయరాజు

చింతలపూడి : క్రైస్తవ మతం శాంతి మార్గాన్ని బోధిస్తుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సవున్వయకర్త కంభం విజయరాజు అన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చింతలపూడి మారుతీ నగర్‌లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన జెడ్పీటీసీ ఎం నీరజా సుధాక ర్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్‌లతో కలిసి కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మున్సిపల్ విభాగం అధ్యక్షు లు బొడ్డు వెంకటేశ్వరావు, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు చిలుకూరి జ్ఞానారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళం



దాతకు విరాళం పత్రం అందిస్తున్న హయగ్రీవ

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు బెంగుళూరుకు చెందిన బస్వా కాళీచరణ్ మంగళవారం రూ.6 లక్షలు విరాళంగా అందజేశారు. తొలుత ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ హయగ్రీవ విరాళం బాండ్ పత్రాన్ని అందజేశారు.

ఇంద్రకీలాద్రికి భవానీల పయనం



ఇరుముడి పూజలు చేస్తున్న భవానీలు

కొయ్యలగూడెం: భవాని మాలధారులు ఇంద్రకీలాద్రి మంగళవారం పయనమయ్యారు. అచ్యుతాపురం అభయాంజనేయ స్వామి, రామాలయం వద్ద ఇరుముడులకు ప్రత్యేక పూజలు గురు భవాని చాగంటి ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విజయవాడకు బయలుదేరి వెళ్లారు. వీరికి గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు.

స్వీయ పరిపాలన కోసమే పీసా చట్టం

కుక్కునూరు: ఆదివాసీలు తమ ప్రాంతాన్ని తామే స్వయంగా పరిపాలించే విధంగా కల్పించిన చట్టమే పీసా చట్టమని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు కూరం సంజీవరావు పేర్కొన్నారు. పీసా దినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళవారం మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో ఆయన మాట్లాడారు. 1996 డిసెంబర్ 24న పీసా చట్టం అమలులోకి వచ్చిందన్నారు. నేటికీ ఐదో షెడ్యూల్ భూభాగంలో ఇంకా ఈ చట్టం అమలు కావడంలేదని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో పీసా గ్రామ సభల తీర్మానం లేకుండానే ఏజెన్సీలో జరిగే ప్రతి అభివృద్ధి పనిని గిరిజనేతరులు దోచుకుతింటున్నారని పేర్కొన్నారు.

ఎన్నికల భత్యం చెల్లించాలి

జంగారెడ్డిగూడెం: నీటి సంఘాల ఎన్నికల భత్యం చెల్లించాలని యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎంవీ శ్యాంబాబు మంగళవారం కోరారు. ఈ నెల 7న నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ప్రతి మండలం నుంచి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది సుమారు 150 మంది విధులు నిర్వహించినట్టు పేర్కొన్నారు. ఈ ఎన్నికల నిమిత్తం సిబ్బందికి ఒక పూట శిక్షణ, ఒక పూట మెటీరియల్ కోసం పిలిపించారని, టీఏ, డీఏ చెల్లించలేదని తెలిపారు.



జంగారెడ్డిగూడెం ఆర్‌సీఎం చర్చి

క్రిస్మస్ సందడి

ఏసు క్రీస్తుకు పల్లెలు స్వాగతం పలికాయి. క్రిస్మస్‌ను పురస్కరించుకుని చర్చిలు విద్యుత్ దీపకాంతులు, స్టార్లు, క్రిస్మస్ ట్రీలతో నూతన శోభను సంతరించుకున్నాయి. క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలిపేలా ప్రార్థన మందిరాల ఎదుట పశువుల పాకలను తీర్చిదిద్దారు. మంగళవారం రాత్రి క్రిస్మస్ సంబరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కామవరపుకోట మండలంలోని కొత్తూరు రోమన్ క్యాథలిక్ మిషన్, కర్మెల్, మన్నా, ఆర్‌సీఎం చర్చిల వద్ద సందడి నెలకొంది. చింతలపూడి మండలం ఫాతిమాపురం, అల్లిపల్లి, యర్రగుంటపల్లి, సుప్రీంపేట, బోయగూడెం, తెలె సోమవరం, ఆంథోని నగర్‌లోని చర్చిలు, కొయ్యలగూడెం మండలం పొంగుటూరు సీయోను, కెనన్య మినిస్ట్రీస్ చర్చిలు, గవరవరం ఆర్‌సీఎం, అంకాలగూడెం, వేదాంతపురం, కొయ్యలగూడెం గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. బుట్టాయగూడెంలోని లూథరన్, ఆర్‌సీఎం చర్చిలతో పాటు పలు చర్చిలు విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్నాయి. జంగారెడ్డిగూడెం పట్టణంలోని పలు చర్చిలను సుందరంగా అలంకరించారు. వివిధ రంగులతో కూడిన విద్యుత్ దీపాలతో చర్చిలు కనువిందు చేస్తున్నాయి. మంగళవారం సాయంత్రం నుంచే చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి.

– కామవరపుకోట / చింతలపూడి / కొయ్యలగూడెం
బుట్టాయగూడెం / జంగారెడ్డిగూడెం



ఆర్‌సీఎం చర్చి ఆవరణలో పశువుల పాక



పొంగుటూరు సీయోను చర్చి వద్ద ..



కొత్తూరు ఆర్‌సీఎం చర్చి →




ఫాతిమాపురం చర్చి



బుట్టాయగూడెంలో క్రిస్మస్ ట్రీ, స్టార్



కామవరపుకోట ఆర్‌సీఎం చర్చి వద్ద పెద్ద స్టార్



కొత్తూరు మన్నా చర్చి



కామవరపుకోట కర్మెల్ చర్చి

కరెంట్ చార్జీలపై వైఎస్సార్ సీపీ పోరుబాట

- పోస్టర్ విడుదల
- 27న విజయవంతానికి సమన్వయకర్తల పిలుపు

కొయ్యలగూడెం : పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా ఈనెల 27వ తేదీ కొయ్యలగూడెం, చింతలపూడిలలో నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాలని పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ సవున్వయకర్త కంభం విజయరాజు పిలుపునిచ్చారు. కరెంట్ చార్జీలు బాదుడుపై వైఎస్సార్ సీపీ పోరుబాట పోస్టర్‌ను మంగళవారం కన్నాపురంలో బాలరాజు, చింతలపూడిలో విజయరాజు విడుదల చేశారు. కన్నాపురంలో బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని ఇచ్చిన హామీని తుంగలోకి తొక్కిందని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువనేత జగన్ మోహన్‌రెడ్డి హయాంలో పథకాల వల్ల పండుగ వేళల్లో ఆనందంతో గడిపే వారమని, ఇప్పుడు చేతిలో రూ.10 కూడా లేవని ప్రజలు వాపోతున్నారని వివరించారు. ఈ సందర్భంగా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, ఎంపీపీ గంజిమాల రామారావు, కాటుబోయిన సురేష్, వుండుర్తి శ్రీను, చిడిపి రవి, పసుపులేటి రాంబాబు, ఉప్పల కృష్ణ, చిక్కాల దుర్గాప్రసాద్, సొంగా రాకేష్, మందపాటి రామకృష్ణ, పొన్నపల్లి సురేష్, దిద్దే రమేష్, ఏలేటి చంద్రం తదితరులు పాల్గొన్నారు.



కన్నాపురంలో పోస్టర్ విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే బాలరాజు, శ్రేణులు



పోస్టర్ విడుదల చేసిన సమన్వయకర్త విజయరాజు

ఆరు నెలల్లోనే విద్యుత్ భారం

చింతలపూడి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయరాజు విమర్శించారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు చింతలపూడిలో పార్టీ మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు నివాసంలో మంగళవారం వైఎస్సార్ సీపీ పోరుబాట పోస్టర్‌ను విజయరాజు విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవగా, ప్రజలపై చార్జీల భారం మోపుతుందని ఆరోపించారు. పేదలపై విద్యుత్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మోలుగుమాటి నీరజ, ఎంపీపీ బాణావత్తు రాంబాబు నాయక్, జిల్లా మున్సిపల్ అధ్యక్షుడు బొడ్డు వెంకటేశ్వరరావు, ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు చిలుకూరి జ్ఞానారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొప్పుల నాగేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుత్తా కిషోర్, రేచర్ల సర్పంచ్ కె.శివరావుకృష్ణ, పార్టీ నాయకులు గోలి శరత్ రెడ్డి, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, అత్కూరి సుబ్బారావు, ఎండీ జిలాని, గోలి సత్యనారాయణ రెడ్డి (చిట్టిబాబు), టి.రవికువూర్, మిరియాల దిలీప్, ఎం ఇవ్మానియేలు, ఎస్ కాంతారావు, రావురాజు నాయక్, చండీప్రియ, ఎం కువూరి, కె.ఏలియ, రామిశెట్టి వెంకటేశ్వరరావు, బండారు గోపి, దారా పేర్రాజు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలను మాయ చేసిన ప్రభుత్వం

కామవరపుకోట: ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారం చేపట్టాక కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపిందని వైఎస్సార్‌సీపీ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు ఆరోపించారు. ఈనెల 27న చింతలపూడిలో నిర్వహించే వైఎస్సార్ సీపీ పోరుబాట కార్యక్రమ వాల్ పోస్టర్‌ను మంగళవారం స్థానిక కొత్తూరులోని ఆర్‌అండ్‌బీ బంగ్లా ఆవరణలో ఆయన విడుదల చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రేణులను కోరారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో చికిత్స చేయించుకున్న ఉప్పలపాడు గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త కనికెళ్ల ఏసుపాదంను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు డాక్టర్ రామకృష్ణ, నానాది సాగర్, దేవరపల్లి రామ్మోహన్ రావు, వెత్రి శ్రీను, రాయంకుల సత్యనారాయణ, దాసి పండు, పోలిమెట్ల ప్రశాంత్, మేడంకి చిన్న, ఎస్.కె కరిముల్లా, మెరుగు బాబురావు, వెలగలేటి వెంకటేశ్వరరావు దేవరాజు, బందెల ప్రభాకర్, రమణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ చార్జీల భారం

బుట్టాయగూడెం: కూటమి ప్రభుత్వం కరెంట్ చార్జీల బాదుడుపై ఈ నెల 27న నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే వైఎస్సార్ సీపీ పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు సోలార్ విండ్ ఐడల్ ప్రాజెక్టులను వాడుకుంటూ ఒక్కపైసా కూడా చార్జీలు పెంచమని చెప్పి అధికారంలోకి వచ్చాక ఎడాపెడా విద్యుత్ చార్జీలు పెంచేయడం దారుణమని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆరు నెలలలోనే రెండు సార్లు విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపిందని ఆరోపించారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలో విద్యుత్ చార్జీల యూనిట్ రూ.2.90 పైసలు ఉంటే నేడు రూ.4.80 పైసలకు చంద్రబాబు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీతయ్య యోగక్షేమాలపై ఆరా

కుక్కునూరు: లివర్ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడలో చికిత్స పొందుతున్న కుక్కునూరు గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గడ్డికొప్పుల సీతయ్యకు పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మంగళవారం ఫోన్‌చేసి యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. వైద్యులు సూచించిన జాగ్రత్తలు పాటించాలని సీతయ్యకు బాలరాజు సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మద్ది అంజన్నకు ప్రత్యేక పూజలు



మద్ది ఆంజనేయస్వామి దర్శనానికి క్యూ కట్టిన భక్తులు



భక్తాంజనేయస్వామి

జంగారెడ్డిగూడెం: గుర్వాయగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం తమల పాకులతో విశేష పూజలు చేశారు. స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి వివిధ సేవల ద్వారా రూ.1,37,159 ఆదాయం సమకూరినట్టు ఆలయ ఈఓ ఆర్‌వీ చందన తెలిపారు. సుమారు 2000 మంది భక్తులకు స్వామి నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాదాన్ని స్వీకరించారన్నారు.

ముగిసిన హనుమద్ వార్షికోత్సవాలు

పోలవరం రూరల్: గూటాల గ్రామంలో భక్తాంజనేయస్వామి హనుమద్వ్రత వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాలతో అభిషేకాలు, సింధూరం, తమలపాకులతో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన ఏర్పాటుచేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు.

వరి కోతలు వాయిదా వేసుకోవాలి

బుట్టాయగూడెం: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యా రైతులు వరికోతలను వాయిదా వేసుకోవాలని ఏఓ ముత్యాలరావు సూచించారు. మంగళవారం కోటనాగవరం, అలివేరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. రైతు తప్పనిసరిగా పంట సాగు వివరాలను నమోదు చేసుకోవాలని ఏఓ అన్నారు. వరి, మొక్కజొన్న, మినుము, పెసర వంటి పంటలకు పంటల బీమా చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కారం లక్ష్మి, తెల్లం వెంకటలక్ష్మి, ఎంపీటీసీ గోవిందరాజులు, కార్యదర్శి రామకృష్ణ, వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రాజవరం పంచాయతీలో..

కొయ్యలగూడెం: రాజవరం, గంగవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ చెన్నకేశవులు మాట్లాడుతూ రబి సీజన్‌కు సంబంధించి వరి, మొక్కజొన్న, మినుము, పెసర పంటకు క్రాఫ్ ఇన్సూరెన్స్ పథకం అమలులో ఉన్నట్టు చెప్పారు. ఈనెల 31వ తేదీలోగా రైతులు ప్రీమియం కట్టి ఎన్‌రోల్ అవ్వాలని సూచించారు. అనంతరం మొక్కజొన్న, పొగాకు పొలాలను సందర్శించారు. మొక్కజొన్నలో కాండం తుంచే పురుగు, ఎండాకు తెగులు, పొగాకులో కాండం కుళ్లు తెగుళ్లను గుర్తించామని, వీటి నివారణకు ట్రైకోడెర్మా ఎకరానికి ఒక కేజీ చొప్పున పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో హగ్ మేనేజర్ బి.సోమశేఖర్ వర్మ పాల్గొన్నారు.



రాజవరంలో రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ అధికారులు

హక్కులపై అవగాహన అవసరం

జంగారెడ్డిగూడెం: వినియోగదారుడు హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ప్రసాద్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌటిల్య వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక వినియోగదారుడిగా కళాశాలలో ఉండే అన్ని రకాల సౌకర్యాలను ఉపయోగించుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్, అర్థశాస్త్ర విభాగ అధిపతి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ మండళ్లపై మాట్లాడారు. కామర్స్ విభాగం అధ్యాపకులు కె.ఉత్తమసాగర్, సీహెచ్ రమాదేవి, కేవీ శిరీషలు తూనికలు కొలతల్లో వచ్చే తప్పిదాలు, ప్యాకింగ్‌లలో జరిగే మోసాలు, నష్టపోయినప్పుడు కోర్టులను ఆశ్రయించే విధానాలపై అవగాహన కల్పించారు. అనంతరం రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ క్విజ్‌ను విద్యార్థుల గ్రూపులకు పంపించారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఎం మధు, అధ్యాపకులు సీహెచ్ బదరీనారాయణ, యు.వెంకటాచార్యులు, జి.వెంకటలాల్, ఆర్.విజయదీపిక, ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రసాద్‌బాబు

వేధింపుల కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ జబీర్ తెలిపారు. బొబ్బిలి కిరణ్‌కు, భాగ్యప్రియకు రెండేళ్ల క్రితం వివాహమైందని, వారికి ఒక సంతానం ఉన్నట్టు చెప్పారు. ఇటీవల కిరణ్ వేరొక స్త్రీతో వివాహేతర సంబంధం పెట్టుకుని భాగ్యప్రియను వేధిస్తున్నాడన్నారు. వేధింపులు తాళలేక భాగ్యప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

జూదరుల అరెస్ట్

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం సమీపంలో పేకాడుతున్న ఆరుగుర్ని అరెస్ట్ చేసినట్టు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. వారి నుంచి ఐదు ద్విచక్ర వాహనాలు రూ.4500 నగదు, ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసకుని, కేసు నమోదు చేశామని చెప్పారు.

చీటింగ్‌పై కేసు

జంగారెడ్డిగూడెం: మహిళను వివాహం చేసుకుంటానని నమ్మించి మోసంచేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై షేక్ జబీర్ తెలిపారు. భర్తతో విడిపోయి వేరుగా ఉంటున్న మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన ఒక మహిళను అదే గ్రామానికి చెందిన యడ్లపల్లి మంగబాబు ప్రేమిస్తున్నాను.. పెళ్లిచేసుకుంటానని శారీరకంగా దగ్గరయ్యాడన్నారు. పెళ్లి చేసుకోమని అడుగగా నిరాకరంచడంతోపాటు ఈ నెల 17న మంగబాబు, మరో ఆరుగురితో వచ్చి మహిళను కొట్టి గాయపర్చారని తెలిపారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు.

నంబర్ ప్లేట్ లేకపోతే చర్యలు

టి.నరసాపురం: ద్విచక్ర వాహనాలకు నంబర్ ప్లేట్ లేకపోతే చర్యలు తప్పవని ఎస్సై ఎం జయబాబు అన్నారు. మంగళవారం టి.నరసాపురం ప్రధాన సెంటర్లో వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాలను నిలుపుదల చేసి కేసులు నమోదు చేశారు. వాహనాలకు తప్పని సరిగా నంబర్ ప్లేట్, డ్రైవింగ్ లైసెన్స్, సీ బుక్, ఇన్సూరెన్స్ పేపర్లను వెంటే ఉంచుకోవాలని ఎస్సై సూచించారు. ఇటీవల కాలంలో వాహనాల చోరీలు పెరగటంతో ఎస్పీ శివకిషోర్ ఆదేశాల మేరకు తరచూ వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.